ఆబాలగోపాలం.. ఆనంద పరవశం



తిరుపతిలో ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించిన నాల్గవ బాలోత్సవం ఆబాలగోపాలాన్ని అలరించింది. చిన్నారుల వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహాన్నిచ్చాయి.
- న్యూస్‌టుడే, తిరుపతి (విద్య)

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే): శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. శుక్రవారం శ్రీవారిని 63,539 మంది దర్శించుకున్నారు. రూ.3.76 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

18 వేల టోకెన్ల జారీ

శ్రీవారి సర్వదర్శనానికి తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద శనివారం 18 వేల టోకెన్లు జారీ చేశారు. వీరికి ఆదివారం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం జరుగనుంది. శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు 2 వేల టోకెన్లు జారీ చేశారు.

పట్టణాలపై కాసుల వర్షం

పుత్తూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని పుర, నగర పాలక సంస్థల ఖాతాలకు 2024-25 సంవత్సరానికి 15వ ఆర్థిక సంఘం తొలి విడత నిధులు జమయ్యాయి. ఈ నిధులను ఇంటింటికి రక్షిత మంచినీరు, అంతర్గత రోడ్లు, మురుగు పారుదల మెరుగు, వరద కాలువల నిర్మాణం, మురుగు శుద్ధి ప్లాంట్ల ఏర్పాటు, ఘన వ్యర్థాల నిర్వహణ, శ్మశాన వాటికల అభివృద్ధికి వినియోగించాలని మార్గదర్శకాలు జారీ చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కౌన్సిల్ ఎన్నికలు జరగకపోవడంతో శ్రీకాళహస్తి, గూడూరు పురలకు నిధులు మంజూరు కాలేదు.

➡ 15వ ఆర్థిక సంఘం నిధుల జమ

మంజూరైన నిధులు (రూ.కోట్లలో)

పట్టణాలు	బైండ్	అన్‌బైండ్
తిరుపతి	7.52	5.02
వెంకటగిరి	1.14	0.76
సూళ్లూరుపేట	1.04	0.69
నాయుడుపేట	1.12	0.77

రేపు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

తిరుపతి(కలెక్టరేట్), న్యూస్‌టుడే: మండల, డివిజన్ కార్యాలయాలు, కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక జరుగుతుందని కలెక్టర్ డా.వెంకటేశ్వర్ తెలిపారు.

కావలెను
- బ్రాంచ్ హెడ్ • డిప్యూటీ HR మేనేజర్
- టీం లీడర్స్ • సేల్స్ ఎగ్జిక్యూటివ్స్
- ఇన్సూరెన్స్ ఎగ్జిక్యూటివ్స్
- ఏక్ససరీస్ ఇన్‌ఛార్జ్
- ఏక్ససరీస్ ఫిట్టర్
- PDI ఎగ్జిక్యూటివ్ • PDI టెక్నీషియన్
- అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్ • రిసెప్షనిస్ట్
- డ్రైవింగ్ స్కూల్ ఇన్‌ఛార్జ్
- డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్

WALK IN INTERVIEW
సోమవారం నుండి శనివారం వరకు
ఉ॥ 10 గం॥ల నుండి సా॥ 4 గం॥ల వరకు
VISHNU CARS
సర్వే నెం. 192/2ఎ/2ఎ, నెం. 19, తిరుపతి బైపాస్ రోడ్, కొట్రమంగళం, రేణిగుంట, తిరుపతి.
సంప్ర: 9121414049, 9154983848
hrdnlr@vishnucars.in

మూగ రోదన.. మృత్యుఘోష

➡ జూలో వరుస మరణాలతో కలవరం
➡ అందుబాటులో లేని ఆధునిక వైద్యం

తిరుపతి (మంగళం), న్యూస్‌టుడే: తిరుపతి శ్రీవేంకటేశ్వర జంతు ప్రదర్శనశాలలో పునరావాసం పొందుతున్న వన్యప్రాణుల మృత్యు ఘోష కలవరపెడుతోంది. ఏడాది కాలంగా వరుసగా వన్యప్రాణులు మృత్యువాత పడుతున్నాయి. జూ అధికారులు చెబుతున్నట్లు వివిధ రకాల అనారోగ్య కారణాలతో ఎక్కువ శాతం జంతువులు ప్రాణాలు కోల్పోతున్నాయి. ఇది చాలదన్నట్లు ప్రమాదాలు, వృద్ధాప్యం రూపంలోనూ మృత్యువు కబళిస్తోంది.



మృతి చెందిన మగ జాగ్వార్ కుశ (పాతచిత్రం)

లెక్కల్లో గందరగోళం

పోస్టుమార్టం నివేదికల్లో వులు వివిధ వ్యాధులతోనే చనిపోతున్నట్లు స్పష్టమవుతోంది. వయసు మీరి చనిపోతున్న జంతువుల వయసులోనూ అధికారుల లెక్కలు వేరేలా ఉన్నాయి. 11 నుంచి 23 ఏళ్ల వయసు వరకు చనిపోతున్న జంతువుల మరణాలనూ పృద్ధాప్య మరణాలేనని తేల్చుతున్నారు. అడవుల్లో జీవించే వాటి కంటే జూ పార్కుల్లో అన్ని సదుపాయాల మధ్య రక్షింపబడే వన్యప్రాణులు ఐదు నుంచి పదేళ్లు ఎక్కువకాలం జీవిస్తుంటాయి. జూలో ఆధునిక వైద్య విధానాలు, పరికరాల సమస్యతో సరైన వైద్యం అందడం లేదనే విమర్శలున్నాయి. అధికారులు మాత్రం సీజనల్ వ్యాధులు, నిరవధికంగా కురిసే వర్షాలతో పుట్టుకొచ్చే బ్యాక్టీరియా కూడా వాటిని కోలుకోలేని దెబ్బతీశాయంటున్నారు.

- 2024 నవంబరు నుంచి 2025 అక్టోబరు వరకు జూపార్కులో రాయల్ బెంగాల్ టైగర్లు, తెల్లపులులు, జాగ్వార్, సింహాలు, ఇప్పుడు వాలబీ లాంటి అరుదుగా చెప్పుకొనే 7 వన్యప్రాణులు మృత్యువాత పడ్డాయి.
- ఆగస్టు నుంచి అక్టోబరు వరకు ఐదు వన్యప్రాణులు చనిపోయాయి.

సీజనల్ వ్యాధులతోనే ఇబ్బంది..

జూపార్కులో భద్రత, సదుపాయాల మధ్య వన్యప్రాణులను కాపాడుతుంటాం. ఇతర ప్రాంతాల నుంచి తెచ్చే జంతువులు సీజనల్ జబ్బులను తట్టుకోలేకపోతున్నాయి. అన్ని పార్కుల్లోనూ ఇలాంటి పరిస్థితులుంటాయి. త్వరలో మరిన్ని తుపాన్లు వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాం. - సి.సెల్వం, క్యూరేటర్

అమ్మ మాటలే ఐఏఎస్‌ను చేశాయి

■ ఇంటి నుంచే సివిల్స్‌కి సన్నద్ధత..!
■ అసిస్టెంట్ కలెక్టర్ సందీప్ రఘువాన్షీ



మొదటి అడుగులోనే విఫలం.. రెండోది ఇంటర్వ్యూ.. చతికిలపడ్డారు.. మూడోది ప్రిలిమ్స్ ముందు బోల్తాపడ్డారు.. ఈ వరుస వైఫల్యాలు ఎంతో వేదనకు గురిచేశాయి. అయినా ఆగిపోలేదు.. అలిసిపోలేదు.. నా వల్ల కాదని పుస్తకం వదల్లేదు సందీప్ రఘువాన్షీ. ఓటమి పాఠాల స్ఫూర్తితో నాలుగో ప్రయత్నంలో ఐఏఎస్ సాధించారు. తిరుపతికి అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనింగ్)గా వచ్చారు. ఈ స్థాయికి చేరుకునేందుకు చేసిన అలుపెరుగని పోరాటాన్ని 'ఈనాడు'తో పంచుకున్నారు..
- తిరుపతి, ఈనాడు డిజిటల్

మధ్యప్రదేశ్‌లోని మారుమూల గ్రామం అమ్రోడ్ మాది. నాన్న మహేంద్ర రైతు.. అమ్మ జానకీ టీచర్.



అమ్మ కల..

నేను నిరాశపడిన ప్రతిసారీ అమ్మ భరోసా ఇచ్చేది. కలెక్టర్ తలుచుకుంటే జిల్లా రూపురేఖలు పూర్తిగా మార్చొచ్చని.. ఐఏఎస్‌ల స్ఫూర్తి ప్రస్థానాన్ని చెప్పేది.. అలా వెన్నుతట్టి ప్రోత్సహించింది.

కంపెనీలో నష్టపోయా

రైతు బిడ్డగా.. మారుమూల గ్రామీణుల జీవన స్థితిగతులు దగ్గర నుంచి చూస్తూ పెరిగా. ఉన్నతంగా చదువుకుంటే అందరి తలరాతలు మార్చొచ్చని అమ్మ తరచూ చెప్పేది. ఆ స్ఫూర్తి పాఠాలు ఐఏఎస్‌ని కావాలనే లక్ష్యాన్ని బలపరిచాయి. ఐఐటీ దిల్లీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేయగలిగా.. కానీ పైచదువులకు ఆర్థిక స్థోమత లేదు. ఇంట్లో అడగలేక ఓ ప్రైవేటు కంపెనీలో మార్కెటింగ్ ఉద్యోగంలో చేరా. కొన్నాళ్లు చేశాక 2018లో సొంతంగా రూ.60 లక్షలతో కంపెనీ పెట్టా. కానీ కొవిడ్‌తో నష్టం రావడంతో మూసేశాం.

గ్రామాల రూపు రేఖలు మార్చాలి..

తిరుపతి ఆధ్యాత్మిక క్షేత్రం. జిల్లాకు 50 శాతం జీడీపీ పరిశ్రమల నుంచి వస్తోంది. ఈ రెండింటిని సమన్వయం చేసుకుని పని చేయాలంటే కత్తిమీద సామే. ప్రధానంగా మారుమూల గ్రామీణులు, రైతుల జీవన స్థితిగతులను మార్చేందుకు పరిశీలించా. ఇక్కడ రిస్క్ తీసుకునేందుకు చాలా వ్యాపార సంస్థలు సిద్ధంగా ఉన్నాయి. వాటిని ప్రోత్సహిస్తే ఎక్కువ మందికి ఉపాధి కల్పించొచ్చు.

అభిరుచులు



ఈత కొడతా..
స్నేహితులతో క్రికెట్ ఆడటమంటే ఇష్టం.. కానీ స్విమ్మింగ్ చేద్దామంటే చాలు.. వెళ్లిపోతా.



ఆహారం
శాకాహారం, దాల్‌బటి.



పుస్తకాలు..
స్వాతంత్ర్య సమరయోధులవి, అత్యంత పేద గ్రామాల్లోనూ ప్రాజెక్టులు, వాటి పనితీరు ఎలా ఉండాలో చెప్పిన 'ఏప్రీబడి లవ్స్ ఏ గుడ్ డ్రాట్' పుస్తకం చాలా ఇష్టం.

యువపారిశ్రామికవేత్తల ప్రస్థానంతో మ్యాగజైన్

ఇటీవల ప్రారంభించిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను దగ్గరుండి చూసుకున్నా. 800 స్టార్టప్ కంపెనీల ఏర్పాటుకు ఆలోచనలొస్తే 215 ఎంపిక చేశాం. ప్రారంభోత్సవంలో 60 మంది ప్రదర్శనలిచ్చారు. ఉత్తమ ఆలోచనలున్న 30 మంది పారిశ్రామికవేత్తల స్ఫూర్తిదాయక ప్రయాణాలను ఒక మ్యాగజైన్‌లా ముద్రించి.. ఎయిర్‌పోర్ట, తిరుపతి.. తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలనే ఆలోచనను ఉన్నతాధికారులతో పంచుకున్నా.. త్వరలో కార్యరూపం దాల్చనుంది.

ఉచిత ఆన్‌లైన్ క్లాసులే..



పైసా.. పైసా కూడబెట్టిందంతా నష్టపోయా. దీంతో సివిల్స్ వైపు దృష్టి సారించా. ఇంట్లోనే ఆన్‌లైన్‌లో ఉచితంగా క్లాసులు వింటూ సెల్‌లోనే రాసుకునేవాడ్ని. మాక్ టెస్టులు రాస్తూ సన్నద్ధమయ్యా. అయినా మూడుసార్లు వరుస వైఫల్యాలే. బాధలో నుంచి బయటకొచ్చేందుకు కొన్ని నెలలుపట్టింది. నాలుగోసారి ప్రయత్నించా.. ఊహించిన విధంగా 967 మార్కులతో యూపీఎస్సీ 277వ ర్యాంకు వచ్చింది.

4న ఉద్యోగ మేళా

తిరుపతి(కలెక్టరేట్): బాలాజీ కాలనీలోని ఎస్వీసీసీ డిగ్రీ కళాశాలలో 4న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకనాథం తెలిపారు. చెన్నైకి చెందిన 18 కంపెనీలు 860 ఉద్యోగాలను భర్తీ చేస్తాయన్నారు. సమాచారం కోసం 81435 76866, 99888 53335.

హీలియోస్ హాస్పిటల్స్
కొత్త భవనంలోకి
మార్చబడినది
పాత భవనంలో సేవలు పూర్తిగా నిలిపివేయబడ్డాయి
గమనిక : మాకు ఇతర బ్రాంచ్‌లు లేవు
డోర్ నెం.1-11, చెన్నాయగుంట, ఎస్.వి.ఇంజినీరింగ్ కాలేజ్ (SVCE) ప్రక్కన కరకంబాడి మెయిన్‌రోడ్డు, తిరుపతి - 517507
☎ : 0877-2223636/39,
✆ : 7331123637/38


ముఖ్యమంత్రి మెచ్చారు.. కానీ..!

■ ఆలన కరవైన అధునాతన వ్యర్థాల నిర్వహణ కేంద్రం
■ పూర్తిస్థాయిలో వినియోగిస్తే ప్రయోజనాలు



"తిరుపతిలో ఇంత పెద్ద ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ కేంద్రం ఉందా.. దీన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలి. - స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు తిరుపతి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలివీ..

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు మెచ్చుకున్న ఈ ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ కేంద్రం రేణిగుంట మండలం తూకివాకంలో ఉంది. రూ.120 కోట్లతో తెదేపా హయాంలో నిర్మించిన కేంద్రం నిర్వహణ వైకాపా హయాంలో నీరుగారింది. తిరుపతి నగరంలో ఉత్పత్తి అయ్యే ప్రతి కిలో వ్యర్థాన్ని నిర్వహించి జీరో వేస్టేజ్ నగరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో పని చేయాల్సి ఉండగా.. లక్ష్యానికి సుదూరంగా పయనిస్తోంది.



తూకివాకంలోని మురుగునీటి శుద్ధి కుంటలు

భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణ ప్లాంట్: నగరంలో నిత్యం 25 టన్నులకు పైగా భవన నిర్మాణ వ్యర్థాలు ఉత్పత్తి అవుతుంటాయి. రోజుకు 80 టన్నుల సామర్థ్యం గల ఈ ప్లాంట్ వ్యర్థాలతో ఫుట్‌పాత్‌లకు వినియోగించే పేవర్ బ్లాక్స్, పార్కింగ్ టైల్స్ తయారు చేయొచ్చు.

ప్రస్తుతం: భవన నిర్మాణ వ్యర్థాల్ని ప్లాంట్‌కు చేర్చడంలో నగరపాలిక విఫలం కావడంతో ఇది పని చేయడం లేదు.

మురుగు నీటిశుద్ధి ప్లాంట్
నగరంలో నిత్యం 55 ఎంఎల్‌డీల మురుగు నీరు ఉత్పత్తి అవుతోంది. ప్లాంట్‌లో 32 ఎంఎల్‌డీల నీటిని శుద్ధి చేయొచ్చు. ఓ సిమెంట్ కర్మాగారానికి నిత్యం 5 ఎంఎల్‌డీల శుద్ధి చేసిన నీటిని విక్రయిస్తూ నెలకు రూ.15 లక్షల ఆదాయం పొందుతున్నారు. రోజూ 18 ఎంఎల్‌డీల నీటిని స్థానిక రైతుల అవసరాలకు సరఫరా చేస్తున్నారు. మరో 25 ఎంఎల్‌డీ మురుగునీటి శుద్ధి కోసం రూ.47 కోట్ల ప్లాంట్ పనులు అసంపూర్తిగా ఉన్నాయి.

పాడి వ్యర్థాల నిర్వహణ.. రోజుకు వంద టన్నుల ప్లాస్టిక్, కాగితపు, గాజు, ఇతర పాడి వ్యర్థాలు నిర్వహించగల ప్లాంట్‌లో 40 టన్నుల వ్యర్థాల్నే ప్రాసెస్ చేస్తున్నారు. ఓ ప్రైవేటు సంస్థ బేళ్లు, కట్టలుగా తయారు చేసిన వ్యర్థాల్ని కర్మాగారాలకు కిలో రూ.40 చొప్పున విక్రయిస్తుండగా.. అందులో రూ.2 నగరపాలికకు చెల్లిస్తోంది.

తడివ్యర్థాల... తడి వ్యర్థాల్ని సేంద్రియ ఎరువుగా మార్చి రైతులకు, నగరపాలిక అవసరాలకు వినియోగించే లక్ష్యంతో రూ.3 కోట్ల వ్యయంతో ఈ ప్లాంట్ పెట్టారు. రోజుకు పంద టన్నుల వ్యర్థాల్ని నిర్వహించవచ్చు. ప్రస్తుతం మూతపడింది.



బయో మిథనైజేషన్ ప్లాంట్
హోటళ్లు, మార్కెట్లు, వసతిగృహాల్లోని తడి, ఆహార వ్యర్థాలతో సీఎన్‌జీ ఉత్పత్తికి ప్లాంట్ ఏర్పాటు చేశారు. రోజుకు 50 టన్నుల వ్యర్థాలు కావాల్సి ఉండగా.. 20 టన్నులకు మించి రావడం లేదు. దీంతో 700 కిలోల బయోగ్యాస్ ఉత్పత్తి అవుతోంది. దీన్ని కిలో రూ.76కు విక్రయిస్తున్నారు.



మా వైద్య నిపుణులను సంప్రదించండి - అపోలో చెన్నై ఆర్థోపెడిక్ & స్పైన్ క్లినిక్@ అరగొండ
Apollo HOSPITALS CHENNAI
పరిస్థితులు/ లక్షణాలు:
- భుజంలో నొప్పి
- వెన్నెముక, మోకాలు & తుంటి కీలు నొప్పి
- ఆస్థియోఆర్థరైటిస్
- జగుసుకుపోయిన & వంగని భుజం
- స్పాండిలైటిస్
- రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఫ్రాక్చర్లు
- లిగమెంట్ సమస్యలు
- టెన్నిస్ ఎల్బో & దీర్ఘకాలిక భుజం సమస్యలతో బాధపడుతున్నవారు
- మోకాలు & తుంటి మార్పిడులు
డా. విజయ్ కిషోర్ కొండ్రెడ్డి
DNB (Ortho), D.Ortho, M.Ch (Ortho), FIA (Germany), FIAS (Australia)
హెడ్ ఆఫ్ ది డిపార్టమెంట్ ఆఫ్ ఆర్థోపెడిక్స్
సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్
అపోలో హాస్పిటల్, చెన్నై
శనివారం, 08 నవంబర్ 2025 | ఉ.9.00 గం. - మ.2.00 గం. వరకు
అపోలో హాస్పిటల్స్ అరగొండ (గ్రా), తవనంపల్లి (మం), చిత్తూరు (జిల్లా)
EHS పథకం కలదు
అపాయింట్‌మెంట్స్ కొరకు కాల్ చేయండి: 91006 81066 / 99854 15915

నేడు వైశిక ద్వాదశి ఆస్థానం

తిరుమల, న్యూస్‌టుడే: వైశిక ద్వాదశి పురస్కరించుకుని శ్రీవారి ఆలయంలో సాలకట్ల వైశిక ద్వాదశి ఆస్థానాన్ని ఆదివారం తితిదే నిర్వహించనుంది. ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి, భూదేవి సమేతంగా సూర్యోదయానికి ముందు మాడవీధుల్లో ఊరేగిస్తారు.

ముగిసిన డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: ఈ విద్యా సంవత్సరం డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ ఎట్టకేలకు ఓ కొలిక్కి వచ్చింది. మూడు విడతల కౌన్సెలింగ్ ప్రక్రియ పూర్తికాగా 42.5% ప్రవేశాలు జరిగాయి. క్వాంటమ్ కోర్సులతోపాటు కంప్యూటర్ అప్లికేషన్స్, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్, బోటనీ, జువాలజీకి తదితర కోర్సులపై విద్యార్థులు ఆసక్తి చూపారు. తితిదే నిర్వహణలోని ఎస్వీ ఆర్ట్స్, ఎస్‌జీఎస్, ఎస్వీ ఓరియంటల్, శ్రీపద్మావతి మహిళ డిగ్రీ కళాశాలల్లో మొదటి, రెండు విడతల్లో 90 శాతం ప్రవేశాలు పూర్తయ్యాయి.

ఎస్వీయూ పరిధిలోని కళాశాలలు
ప్రభుత్వ 18.. ప్రైవేటు 103
సీట్లు 31,514, చేరికలు 42.50 శాతం
తితిదే కళాశాలలు 4
సీట్లు 3,736, చేరికలు 90 శాతం

ఇవీ వివరాలు
1న: ద్రువపత్రాల అప్లోడింగ్ పూర్తి
2న: ఐచ్ఛికాల నమోదు
3, 4న: సీట్ల కేటాయింపు
7 లోపు కళాశాలల్లో చేరాలి

104FM Tirupati
ఈఎఫ్ఎం కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈస్ బ్యూటీఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశి వాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - రా॥ 7
# హాష్‌టాగ్	రా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

అప్పు అడగటానికి వచ్చి.. అంతమొందించి

■ భార్యతో కలిసి పినతల్లి హత్య ■ వారం రోజుల్లోనే కేసును ఛేదించిన పోలీసులు

నాగలాపురం, న్యూస్‌టుడే: నాగలాపురంలో సంచలనం రేకెత్తించిన ఒంటరి మహిళ హత్య కేసు మిస్టరీ వీడింది. ఈ హత్యలో మృతురాలి బావ కుమారుడు, అతని భార్యతో కలసి దురాగతానికి పాల్పడినట్లు సీఐ మురళీనాయుడు శనివారం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో వెల్లడించారు. నాగలాపురం బీసీకాలనీకి చెందిన మునిలక్ష్మి (55)భర్త 33 ఏళ్ల కిందట మరణించడంతో తల్లిదండ్రుల చెంతకు చేరింది. చేతిమగ్గం నేసుకుంటూ ఒంటరిగా జీవనం సాగిస్తోంది. గత నెల 24న ఆమె భర్త అన్న మునిస్వామి కుమారుడు నీలి దుర్వాసులు, అతని భార్య మునీశ్వరులు నాగలాపురానికి వచ్చారు. తన పినతల్లి ఇంటిలో భార్యతో ఒక రోజు ఉన్న దుర్వాసులు మునిలక్ష్మిని హత్య చేసి.. 25న తెల్లవారుజామున వెళ్లిపోయారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



వివరాలు వెల్లడిస్తున్న సీఐ, ఎస్సైలు

అక్కడే పడుకొని..

మునిలక్ష్మి ఇంటికి వచ్చిన హంతకులు తొలుత ఆమెను రూ.30 వేలు అప్పుగా అడిగారు. ఇవ్వక పోవడంతో రాత్రి పడుకున్నారు. ఉదయం మూడు గంటలకు మునిలక్ష్మి కాళ్లను మునీశ్వరి పట్టుకోగా.. ముఖంపై దిండు పెట్టి దుర్వాసులు నులిమి చంపాడు. అనంతరం ఆమె వద్ద ఉన్న 35.300 గ్రాముల రెండు బంగారు చైన్లతో పాటు రెండు జతల కమ్మలు, ఒక జత మాటీలు, రెండు ఉంగరాలతో 4 గంటల సమయంలో ఇంటిని విడిచి పరారయ్యారు. జాగిలాలు గుర్తు పట్టకుండా కారంపొడి చల్లారు.

సీసీ కెమెరాల ఆధారంగా గుర్తింపు

స్థానికంగా ఉన్న సీసీ కెమెరాల ఆసరాతో అనుమానితుల చిత్రాలను సేకరించారు. వారం రోజుల వ్యవధిలో హంతకులను తిరుపతి సమీపంలోని మంగళంలో పట్టుకుని శనివారం కోర్టులో హాజరుపరిచారు.

● **గతంలో హత్య చేసి..** హంతకులు తమిళనాడులోని మాదరపాకంలో స్థిరపడ్డారు. అక్కడ అద్దెకు ఉంటున్న ఇంటి యజమాని భార్యను 2000లో హత్య చేశారు. ఈ కేసులో చెంగల్పట్టు కోర్టు 14 ఏళ్ల జైలు శిక్ష విధించింది. 2018లో విడుదలై తిరుపతిలోని మంగళంలో ఉంటున్నారు.

మా వైద్యులను సంప్రదించండి - అపోలో చెన్నై న్యూరో క్లినిక్ @ తిరుపతి & అరగొండ
Apollo HOSPITALS CHENNAI
వ్యాధి లక్షణాలు/ పరిస్థితులు
- మూర్ఛ
- మెదడులో కణుతులు
- సెరిబ్రల్ స్ట్రోక్
- వెన్నునొప్పి
- మెడనొప్పి
- ముఖ భాగంలో నొప్పి
- వంగని వెన్నుపూస & ఇతర నాడీ సంబంధ సమస్యలు
డా. ఎం. బాలమురుగన్
DNB (న్యూరో సర్జరీ), FNS (జపాన్)
FNS (ఆస్ట్రేలియా), FAANS (USA)
సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్
శనివారం, 08 నవంబర్ 2025 | సా.5.00 గం. - రా.8.00 గం. వరకు
అపోలో క్లినిక్ 29 ఓల్డ్ తిరుచానూర్ రోడ్, లక్ష్మీపురం సర్కిల్, తిరుపతి - 517501
ఆదివారం, 9 నవంబర్ 2025 | ఉ.10.00 గం. - ఉ.11.30 గం. వరకు
అపోలో హాస్పిటల్స్ అరగొండ (గ్రా), తవనంపల్లి (మం), చిత్తూరు (జి)
ఆర్థోసోప్పి, మొత్తం తుంటి మార్పిడి మరియు వెన్నుముక శస్త్రచికిత్సలకు ఆరోగ్యశ్రీ పథకం కలదు
తిరుపతి అపాయింట్‌మెంట్స్ కొరకు కాల్ చేయండి: 9491139025 / 9985422583
అరగొండ అపాయింట్‌మెంట్స్ కొరకు కాల్ చేయండి: 9100681066 / 9985415915

(c) eenadu

శ్రీకాళహస్తి

•శ్రీకాళహస్తి • సత్యవేడు



తిరుచ్చిపై శ్రీరామచంద్రమూర్తి

శ్రీరామచంద్రమూర్తికి తిరుచ్చి ఉత్సవం

నారాయణవనం, న్యూస్‌టుడే: శ్రీపద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తిక తెప్పోత్సవాలలో భాగంగా శ్రీరామచంద్రమూర్తికి తిరుచ్చి ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శనివారం ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లను సుప్రభాత సేవతో మేల్కొలిపి పూజలు చేశారు. సాయంత్రం శ్రీ సీతా, లక్ష్మణ, ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తిని ప్రత్యేకంగా అలంకరించి తిరుచ్చివాహనంపై ఊరేగించారు. తెప్పోత్సవాన్ని రద్దు చేశారు. ఆదివారం యథావిధిగా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

శనిభగవానుడికి విశేష అభిషేకాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీశనిభగవానుడికి విశేష పూజలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం అర్చకులు, వేదపండితుల నేతృత్వంలో సంకల్ప పూజలు చేశారు. తిలతైలంతో పాటు వివిధ పూజా ద్రవ్యాలతో నిర్వహించిన అభిషేకాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



భావితరాలకు ఆరోగ్యాన్ని అందిద్దాం



మొక్కలు నాటుతున్న జనసేన నాయకులు

తొట్టంబేడు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం, సంరక్షించడం అలవాటు చేసుకుని భావితరాలకు ఆరోగ్యాన్ని అందించాలని జనసేన నాయకులు కోరారు. శనివారం తొట్టంబేడు మండలంలోని కాసరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆశయంలో భాగంగా 'మన పర్యావరణం మన బాధ్యత' కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, తేజ, ప్రదీప్‌కుమార్, నవీన్, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

జయజయహే మహిషాసురమర్దిని



మహిషాసుర సంహారం నృత్య రూపకం

కార్తిక మాస సాంస్కృతికోత్సవాల్లో భాగంగా కళాకారులు ప్రదర్శించిన మహిషాసుర సంహారం నృత్యరూపకం ఆహుతులను కట్టుకుంది. నాట్య ప్రదర్శనలో భాగంగా శనివారం నవదుర్గా స్వరూపిణిగా అమ్మవారి వైభవాన్ని చూసి సభికులు మంత్రముగ్ధులయ్యారు. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

నాణ్యతకు తిలోదకాలు..
నెలలకే కందకాలు

☛ నిత్యం ప్రమాదాలు ☛ రేణిగుంట- కడప జాతీయ రహదారి దుస్థితి



▸ రైల్వే వంతెనపై కనిపిస్తున్న ఇనుప చువ్వలు



▸ చెంగారెడ్డిపల్లి సమీపంలో రోడ్డుపై ఏర్పడిన గుంత

రేణిగుంట, న్యూస్‌టుడే: జాతీయ రహదారుల అధికారుల పనితీరుకు నిలువెత్తు నిదర్శనం రేణిగుంట-కడప రహదారి పనులు. రోడ్డుపై గుంతలను పూడ్చేందుకు సుమారు ఆరు లక్షల నిధులను మంజూరు చేశారు. చేసిన పనులు 11 నెలలకే అధ్వానంగా మారాయి.

నిత్యం ఇబ్బందులు.. రేణిగుంట మండలంలో పలు జాతీయ రహదారులు ఉన్నాయి. ఇందులో నిత్యం రద్దీగా ఉన్న వాటిల్లో కడప మార్గం ఒకటి. ఈ రహదారితో రేణిగుంట మండలంలో పలు రహదారులు కలవడంతో వాహనాల రద్దీ రెట్టింపు అవుతుంది. ఈ రోడ్డును విస్తరణ చేయాల్సి ఉన్నా ఆ అధికారులు ఇటువైపు చూడలేదు. పైగా ఈ మార్గంలో ఏర్పడిన గుంతలు ప్రస్తుతం ప్రమాదంగా మారాయి.

ఆదమరిస్తే ఆస్పత్రికే.. మండలంలోని చెక్‌పోస్ట్ కూడలి నుంచి చెంగారెడ్డిపల్లి, కరకంబాడి, మామండూరు మీదగా కడప రహదారిని ఏర్పాటు చేశారు. దీంతో సుమారు 25 సంవత్సరాల క్రితం నిర్మించిన రోడ్డు తప్ప విస్తరించలేదు. రేణిగుంట కూడలి నుంచి కుక్కలదొడ్డి వరకు సుమారు 20 కిలోమీటర్లు పొడవునా ఈ మార్గంలో ప్రమాదకరమైన మలుపులు, కనిపించని గుంతలు చోదకుల పాలిట మృత్యు కుహరాలుగా మారాయి. ప్రధానంగా రేణిగుంట కూడలి దాటిన వెంటనే ఉన్న రైల్వే వంతెనపై ఏర్పడిన గుంతలో వంతెన ఇనుప కమ్మీలు కనిపిస్తున్నాయి. ఇక్కడ ద్విచక్ర వాహనం, ఆటో వంటివి దిగితే అక్కడికక్కడే టైర్ పేలిపోతుంది. పాతరేణిగుంట నుంచి కరకంబాడి వరకు ఉన్న కొంత దూరంలో అడుగుకొక గుంత ఏర్పడి ప్రమాదంగా మారాయి. ఇటీవల ఒక రైల్వే ఉద్యోగి ద్విచక్ర వాహనంలో వస్తూ పడి ఆసుపత్రి పాలయ్యాడు. మరో రైతు ద్విచక్ర వాహనంలో వస్తూ పడి కాలు విరిగింది.

దిశగా పనులు చేపట్టడం లేదు. రోడ్డు సర్వే జరిగి మార్కింగ్ చేసి వెళ్లారే తప్ప ఇంత వరకు కనీసం

ఏడాది కాకుండానే .. సరిగ్గా గత ఏడాది డిసెంబరులో రోడ్డు దారుణంగా ఉందని ఈనాడులో కథనాలు ప్రచురితం కావడంతో జాతీయ రహదారుల అధికారులు స్పందించారు. సుమారు ఆరు లక్షలతో గుంతలకు మరమ్మతులు చేపట్టారు. కొంత రోడ్డు పనులు చేశారు. ఈపనుల్లో నాణ్యత లేక పోవడంతో కొన్ని నెలలకే గుంతలు పడ్డాయి. ప్రస్తుతం ఈ గుంతలతో ప్రమాదాలకు గురవుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రస్తుతం ఇక్కడ జాతీయ రహదారి అధికారులను వివరణ కోరగా ఈ సమస్యపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని కదూరు-సత్యవేడు మార్గంలో యానాదివెట్టు వద్ద రహదారి నిర్మాణం అసంపూర్తిగా నిలిచింది. సీసీరోడ్డును ఏక వరుసగా ఒకవైపు వేసి వదిలేశారు. దీంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. **- రమేష్, రాచర్ల**

సమాధానం: నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని గుత్తేదారుడిని ఆదేశించాం. **- దుర్గేష్, ఏఈ, ఆర్‌అండ్‌బీ**

నాగలాపుపురం, న్యూస్‌టుడే: సమస్య: వీకేఎం వీధిలోని తాగునీటి కుళాయిలకు బిరడాలు లేక పోవడంతో నీరు వృథా అవుతోంది. దెబ్బతిన్న కుళాయిలకు బిరడాలను ఏర్పాటు చేయాలి. **- రవికుమార్, నాగలాపురం**

సమాధానం: వారం రోజుల్లో కుళాయిలకు మరమ్మతులు చేయిస్తాం. **- చిన్నదురైసుధ, సర్పంచి, నాగలాపురం**

సత్యవేడు, న్యూస్‌టుడే: సమస్య: మండంలోని అల్లప్పగుంటలో పలు వీధుల్లో తాగునీటి కళాయిలు లీకేజీ కారణంగా ఇళ్ల వద్ద అధ్వానంగా మారుతోంది. **- కృష్ణయాదవ్**

సమాధానం: తాగునీటి కుళాయిలు లీకేజీ కాకుండా రెండు మూడు రోజుల్లో మరమ్మతులు చేయిస్తాం. **- మునస్వామి, సర్పంచి**

నారాయణవనం, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని తుంబూరు ఎస్టీ కాలనీలో మురుగు కాలువల నిర్వహణ అధ్వానంగా మారింది. దీంతో నివాసాలవద్దే నిలిచిపోవడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. **- శ్రీనివాసులు**

సమాధానం: కాలువలను శుభ్రం చేసి పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. **- అరుణ, ఎంపీడీవో**

షిఫ్ట్ ఆపరేటర్ కుటుంబానికి పరామర్శ



బాధితులకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

బీఎన్‌కండ్రిగ న్యూస్‌టుడే: మండలంలోని నీర్పాకోటలో షిఫ్ట్ ఆపరేటర్‌గా పని చేస్తున్న సాంబయ్య శుక్రవారం విద్యుదాఘాతంతో మరణించారు. ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శనివారం పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. విద్యుత్ శాఖ సీఎండీ శివశంకర్‌తో మాట్లాడి మృతుడి కుటుంబ సభ్యులను ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.

యూరియా కార్డుల పంపిణీలో జాప్యం

ఏర్పేడు, న్యూస్‌టుడే: మండలంలోని మేర్లపాక సచివాలయ పరిధిలో యూరియా కార్డులు పంపిణీ చేయక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్డులు కలిగిన వారికి మాత్రమే ఎరువులు అందుతుండటంతో రైతులు ఆందోళనలో పడ్డారు. దిక్కుతోచని స్థితిలో తమిళనాడు ప్రాంతం నుంచి అవసరమైన ఎరువులను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయశాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి యూరియా కార్డుల గురించి అవగాహన కల్పించడమే కాకుండా సకాలంలో పంపిణీ చేయాలని కోరారు.



ఇస్రో ఛైర్మన్ నారాయణన్‌తో ఆలయ అధికారులు

ఉపగ్రహం విజయవంతానికి పూజలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: జీఎస్‌ఎల్‌వీ ఎఫ్16 ప్రయోగం పరిపూర్ణంగా విజయవంతం కావాలని ఇస్రో అధికారులు పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ నారాయణన్ శనివారం అధికారులు, శాస్త్రవేత్తలతో కలసి వాయులింగేశ్వరున్ని దర్శించుకున్నారు. వీరికి ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్ ఘనంగా స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆలయం తరపున తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టుబోర్డు సభ్యులు గుర్రప్పశెట్టి, ఏఈవో విద్యాసాగర్‌రెడ్డి, సూపరింటెండెంట్ నాగభూషణం, ఏపీఆర్‌వోలు రవి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎస్టీలకు ఆధార్ నమోదు కేంద్రం

రేణిగుంట: స్థానిక సచివాలయం ఒకటిలో నవంబరు 5వ తేదీన ఎస్టీలకు ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో రవిచంద్ర తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు పీఎంయూ గిరిజన సంక్షేమ శాఖ, తిరుపతి ఆధ్వర్యంలో ఈ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. దీన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

జాతీయ స్థాయిలో సత్తా చాటాలి



మాట్లాడుతున్న శాప్ ఛైర్మన్ రవినాయుడు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: లాన్ టెన్నిస్ పోటీల్లో జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించాలని శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు అన్నారు. పట్టణంలోని విక్రం టెన్నిస్ అకాడమీలో శనివారం రాష్ట్ర స్థాయి లాన్ టెన్నిస్ క్రీడాకారుల ఎంపిక పోటీలు జరిగాయి. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాష్ట్ర ఖ్యాతిని మరింత పెంచే దిశగా క్రీడాకారులు సత్తా చాటాలని కోరారు. రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో అండర్-14, 17, 19 విభాగాల్లో పాల్గొనేందుకు రాష్ట్రంలోని ఒక్కో జిల్లా నుంచి 30 మంది వంతున 13 జిల్లాల నుంచి 390 మంది క్రీడాకారులు ఈ ఎంపిక పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెలలో దిల్లీలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి భానుమూర్తి తెలిపారు. కార్యక్రమంలో రిపబ్లిక్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బి.జె.ప్రసాద్, మన్మథరావు, విక్రం అకాడమీ ఛైర్మన్ ప్రవీణ్, తెదేపా నేతలు విజయకుమార్, చెంచయ్యనాయుడు, రవీంద్రనాథ్‌రెడ్డి, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కిషోర్‌కుమార్, భార్గవి తదితరులు పాల్గొన్నారు. ● రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌లోని త్రోబాల్‌ను జాతీయ స్థాయి క్రీడగా గుర్తించి నిర్వహణకు అనుమతించాలని వ్యాయామ ఉపాధ్యాయులు విన్నవించారు. రాష్ట్ర స్థాయి లాన్ టెన్నిస్ క్రీడాకారుల ఎంపిక పోటీల కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చిన శాప్ ఛైర్మన్ రవినాయుడును శనివారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ

శ్రీకాళహస్తిగ్రామీణ(ఏర్పేడు), న్యూస్‌టుడే: తితిదేకు అనుబంధంగా శ్రీకాళహస్తి మండలంలోని తొండమాన్‌పురంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. కార్తిక శుక్ల ఏకాదశిని పురస్కరించుకుని స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ విశేషోత్సవాన్ని పురస్కరించుకుని స్థానికులతో పాటు బయట ప్రాంతాలకు చెందిన అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని వైకుంఠనాథుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దాతలు అన్నదానం చేశారు.

దుమ్ము రేగుతుంది



సత్యవేడు, న్యూస్‌టుడే: సత్యవేడు, నాగలాపురం మండలాల నుంచి శ్రీసిటీకి వెళ్లే రహదారిపై ప్రయాణం నరకప్రాయంగా మారుతోంది. మండలంలోని చమర్తికండ్రిగ వద్ద క్వారీల నుంచి అధిక లోడుతో టిప్పర్లు తిరగడంతో రోడ్డు అధ్వానంగా మారింది. దీంతో ద్విచక్ర వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై ట్యాంకర్ల ద్వారా నీళ్లు చల్లితే కొంత వరకైనా దుమ్మును అదుపు చేయవచ్చని వాహనదారులు కోరుతున్నారు.

ఈ దారిలో వెళ్లేదెలా?



మండలంలోని ఆంబాక్కం పంచాయతీ పేరడం గ్రామంలోని పలు వీధులు పిచ్చిమొక్కలు, మురుగుతో అధ్వానంగా మారాయి. డ్రైనేజీ కాలువలు లేక పోవడంతో ఇళ్ల నుంచి వచ్చే మురుగు రోడ్లపైకి చేరుతోంది. ఈ విషయమై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని స్థానికులు వాపోతున్నారు. **- న్యూస్‌టుడే, సత్యవేడు**

రైతులకు తప్పని సంకటం



ఇటీవల కురిసిన ఎడతెరిపిలేని వర్షాలతో తొట్టంబేడు వ్యవసాయ శాఖ కార్యాలయం వరదనీటితో మడుగును తలపిస్తోంది. నిల్వచేరిన వర్షపునీరు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొనడంతో కార్యాలయానికి వచ్చే రైతులకు తిప్పలు తప్పలేదు. అడుగు వేయలేని దుస్థితి. అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. **- న్యూస్‌టుడే, తొట్టంబేడు**

రోజంతా ఉల్లాసమే



ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా అమలుచేస్తున్న 'నో బ్యాగ్ డే'ని పురష్కరించుకొని మండలంలోని దిగువసాంబయ్యపాళెం ఫౌండేషన్ పాఠశాల విద్యార్థులు రోజంతా ఉల్లాసంగా గడిపారు. నెల చివరి శనివారం సందర్భంగా విద్యార్థులు పుస్తకాలు లేకుండా పాఠశాలకు వచ్చారు. రోజంతా అభినయ గేయాలు చెప్పడం, ఆటలు, పాటలు, బొమ్మలతో ఉపాధ్యాయుడు బాలసుబ్రహ్మణ్యం చెప్పే వివిధ మెలకువలను శ్రద్ధగా నేర్చుకున్నారు. **- న్యూస్‌టుడే, తొట్టంబేడు**

పక్కకు జరిగితే ప్రమాదం



ఏర్పేడు మండలంలోని చింతలపాళెం సమీపంలో పల్లం-బీవీపురం ప్రధాన రహదారిపై ప్రమాదకరమైన గుంత ఏర్పడటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షానికి ఎస్‌ఎస్ కెనాల్ కల్వర్టు వద్ద రోడ్డు నీటి ప్రవాహానికి కోతకు గురైంది. ప్రతి ఏటా వర్షా కాలంలో ఈ సమస్య తలెత్తడంతో గ్రామీణులు ప్రమాదానికి గురవుతున్నారు. **- న్యూస్‌టుడే, ఏర్పేడు**

పనులు చేసి ఆదుకోండి




రేణిగుంట పంచాయతీలోని జ్యోతినగర్ చివరి వీధి అధ్వానంగా మారింది. సిమెంటు రోడ్డుగా పనులు ప్రారంభించి వదిలేశారు. ప్రస్తుతం చిన్నపాటి చినుకు పడినా అడుగు తీసి అడుగు వేయలేని స్థితి. వెంటనే ఇక్కడ మిగిలిన సగభాగం రోడ్డు నిర్మించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రేణిగుంట**

చిత్రాలు మేటి..
ప్రతిభను చాటి



విజేతలతో పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీదేవి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సంస్కృతి, సంప్రదాయాలకు ఆనవాళ్లుగా వస్తున్న పండుగల ప్రాభవాన్ని అద్భుతమైన చిత్రాలతో చక్కటి రూపును ఇచ్చారు పట్టణంలోని బాబుఅగ్రహారం పురపాలక సంఘ ఉన్నత పాఠశాల విద్యార్థులు. 'ఈనాడు-ఈటీవీ' నేతృత్వంలో 'మీకు ఇష్టమైన పండుగలు' అంశానికి సంబంధించి పాఠశాల ఆవరణలో శనివారం చిత్రలేఖన పోటీలు జరిగాయి. పాఠశాలకు చెందిన మహ్మద్ సుఫియాస్, హర్షవర్ధన్, మునిగణేష్‌లు తమదైన నైపుణ్యంతో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుక్మాందరెడ్డి, వెంకటాద్రి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ముక్కంటి సేవలో కేంద్ర సహాయ మంత్రి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ సహాయ మంత్రి కృష్ణకుమార్ విష్ణోయ్ వాయులింగేశ్వరుని దర్శనార్థం వచ్చారు. కుటుంబ సభ్యులతో వచ్చిన వీరికి శనివారం ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనానంతరం ఆలయం తరపున తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ ఏఈవో విద్యాసాగర్‌రెడ్డి, రవి పాల్గొన్నారు.



సహాయ మంత్రి కృష్ణకుమార్ విష్ణోయ్‌కు తీర్థ ప్రసాదాలు అందజేస్తున్న ఆలయ అధికారులు

స్పందనకు వందనం

కాలువలు శుభ్రం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని పిచ్చాటూరు రోడ్డులో మురుగునీటి కాల్వల్లో పేరుకు పోయిన వ్యర్థాలను పారిశుద్ధ్య కార్మికులు తొలగించారు. ఇక్కడి దుర్గంధంపై 'మేమున్నాం మీకు తోడుగా'లో అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో కమిషనర్ భవానీప్రసాద్ స్పందించి పరిష్కరించారు.

పిచ్చిమొక్కల తొలగింపు

సత్యవేడు, న్యూస్‌టుడే: మండలంలోని రాజుగుంట గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఇరు వైపులా పిచ్చి మొక్కలు తొలగించారు. పిచ్చి మొక్కల కారణంగా విష పురుగులతో అవస్థలు పడుతున్నారని శనివారం 'ఈనాడు'లో 'మేమున్నాం..మీకుతోడుగా'లో ప్రచురితమైంది. స్పందించిన సర్పంచి శిరీషా చర్యలు చేపట్టారు.

ఆలయ స్వచ్ఛతకు శ్రమిద్దాం

శ్రీకాళహస్తి: ఆలయాలను దర్శించుకోవడం కాకుండా శ్రమదానంతో శుభ్రం చేసేందుకు సిద్ధమైంది యువతరం సేవా సమితి. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలో భక్తకన్నప్ప కొండకు వెళ్లే మార్గం, అక్కడి పరిసరాలు ఎంతో అధ్వానంగా వ్యర్థాలతో గుట్టలుగా మారిపోయాయి. ఇక్కడి ప్రదేశాన్ని స్వచ్ఛందంగా శుభ్రం చేయాలని యువతరం సేవా సమితి సభ్యులందరూ సిద్ధమయ్యారు. ఆదివారం ఉదయం 7 నుంచి 9 గంటల వరకు ముక్కంటి ఆలయ సహకారంతో పాటు స్థానికంగా ఉన్న స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వివరించారు. ఆసక్తి కలిగిన వారు ఎవరైనా ఇందులో భాగస్వాములు కావచ్చునని సమితి సభ్యులు తెలిపారు.

పీఎంఏజీవై గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక

తిరుపతి(గ్రామీణం): ప్రధానమంత్రి ఆదర్శ గ్రామాల అభివృద్ధికి(పీఎంఏజీవై) ప్రణాళికలు రూపొందించాలని జడ్పీ సీఈవో రవికుమార్‌నాయుడు పేర్కొన్నారు. తిరుపతి గ్రామీణ ఎంపీడీవో కార్యాలయంలో శనివారం పీఎంఏజీవై పథకానికి ఎంపికైన 19 మండలాల సిబ్బందితో అభివృద్ధి ప్రణాళికలు రూపొందించే అంశంపై సమీక్షించారు. జిల్లాలోని పలు పంచాయతీల్లో 50 శాతంపైన ఎస్సీ జనాభా ఉన్న 52 గ్రామాలు 2025-26 పీఎంఏజీవై పథకానికి ఎంపికయ్యాయని తెలిపారు.

ఎస్వీయూ రెక్టార్‌గా అప్పారావు

తిరుపతి(ఎస్వీయూ): శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ నూతన రెక్టార్‌గా ఆచార్య అప్పారావును నియమిస్తూ వీసీ నరసింగరావు శనివారం నియామక పత్రం అందజేశారు. రెక్టార్ కార్యాలయంలో అప్పారావు బాధ్యతలు స్వీకరించారు.

'దండుకున్న డబ్బు తిరిగివ్వాలి'



ధర్నా చేస్తున్న కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ తదితరులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: రాజీవ్ నగర్‌లో పేదల కోసం కాంగ్రెస్ పార్టీ ఇళ్ల పట్టాలిస్తే వైకాపా వాళ్లు అడ్డగోలుగా అమ్ముకున్నారని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతా మోహన్ ధ్వజమెత్తారు. పార్టీ శ్రేణులతో కలసి అక్కడి పేదలకు న్యాయం చేయాలని శనివారం ధర్నా నిర్వహించారు. 2007లో వంద ఎకరాల భూములు సిద్ధం చేసి ఆరు వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చామన్నారు. ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి వచ్చాక ఇక్కడి స్థలాలను యథేచ్ఛగా అమ్ముకుని సొమ్ము చేసుకున్నట్లు వివరించారు. వైకాపా హయాంలో భారీగా ఇక్కడ స్థలాలు క్రయ, విక్రయాలు జరిగాయన్న ఆరోపణలు ఉన్నాయని, దండుకున్న డబ్బులను అక్రమార్కుల నుంచి తిరిగి రాబట్టాలని డిమాండ్ చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాదాపు 300 కట్టడాలను కూల్చేశారన్నారు. నియోజకవర్గంలో 20 వేల ఎకరాల పరిధిలో భూముల ఆక్రమణలు జరిగాయని, వీటిపై ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్ విచారణ జరిపించాలన్నారు. ముక్కంటి ఆలయంలో రోజుకు రూ.10 లక్షల మేర అవినీతి జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ బత్తెయ్యనాయుడు, నేతలు నరేంద్రనాయుడు, జనార్దన్‌రెడ్డి, రవికుమార్, సమీవుల్లా, పెద్దకృష్ణయ్య, వినోద్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లు

ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

రేణిగుంట, న్యూస్‌టుడే: అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని పిల్లపాలెం సమీపంలో స్వర్ణముఖి నదీ తీరాన అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు తమకు సమాచారం వచ్చిందని తెలిపారు. దీంతో దాడులు చేసి మూడు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లను తన కార్యాలయ ఆవరణలో ఉంచామన్నారు.

రాష్ట్ర కార్యవర్గంలో చోటు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన జయశ్యాంకు వైకాపా రాష్ట్ర కార్యవర్గంలో చోటు లభించింది. యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ అధిష్ఠానం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా వైకాపా నేతలు పలువురు అభినందనలు తెలిపారు.

इंडियन बैंक Indian Bank ఇండియన్ బ్యాంక్
इलाहाबाद ALLAHABAD
నవాబుపేట బ్రాంచ్, నెల్లూరు
ఇందిరా గాంధీ బొమ్మ దగ్గర, నవాబుపేట, నెల్లూరు, ఫోన్ నెం.94906 90256

స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకం ప్రకటన "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జీ చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులను ఇండియన్ బ్యాంక్, నవాబుపేట బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న సదరు స్థిరాస్తులను బ్యాంకు వారికి రావలసిన బకాయి మొత్తం రూ.21,47,876/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల నలభై ఏడు వేల ఎనిమిది వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే) + తేది.01-11-2025 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులు రాబట్టుకునేందుకు "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా తేది.19-11-2025 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

ఋణగ్రహీత : శ్రీ పిన్నక సీతారామయ్య, తండ్రి : లేటు పి.వీరాంజనేయులు, ఇంటి నెం.2-89, ప్రసంగులపాడు, కొరిశపాడు మండలం, ప్రకాశం జిల్లా-523183
హామీదారు: శ్రీ కురపాటి ప్రసాద్, తండ్రి: కురపాటి వెంకటయ్య, డి.నెం.3-1117, ప్లాటు నెం.జి-1, చిన్నా రెసిడెన్సీ, వెంగమాంబ వీధి, శెట్టిగుంట రోడ్డు, నెల్లూరు-524002

తనఖా ఉంచిన స్థిరాస్తులు

ఎ-షెడ్యూలు : చిత్తూరు జిల్లా, శ్రీ తిరుపతి బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, సత్యవేడు సబ్-జిల్లా, వరదయ్యపాలెం మండలం, మత్తేరిమిట్ట గ్రామ పంచాయితీ, చిలమత్తూరు గ్రామ ఖాతాలో, సర్వే నెంబు.267-3, 267-5, 267-6, 267-7, 268-2, 268-3బి, 268-5, 268-6, 268-7, 268-8, 268-9, 268-10, 268-11, 268-12, 268-13, 268-14, 268-15, 268-23 విస్తీర్ణం ఎ.2.40 సెంట్ల భూమి వ్యవసాయ భూమి నుండి వ్యవసాయేతర భూమిగా మార్పు అనంతరం గౌరవనీయ సబ్-కలెక్టర్, తిరుపతి మరియు మత్తేరిమిట్ట గ్రామ పంచాయితీ లేఅవుట్ ప్లాన్ వైడ్ పిఆర్ నెం.32-2016 క్రింద ప్రొసీడింగ్స్ నెంబు.J/999/2016, J/1000/2016 మరియు J/1001/2016, తేది:30-07-2016 "లుంబిని టౌన్‌షిప్" లేఅవుట్ ప్లాట్ల నందు 855 చ॥గ॥ల ఖాళీస్థలంలో ప్లాట్ నెం.6 ఆస్తి.
హద్దులు: తూర్పు: 40అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.7, పడమర: 40అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: 33అ॥ వెడల్పు రోడ్డు.
ఈ హద్దుల మధ్య 855 చ॥గ॥ల స్థలం, దీనిలో 42 చ॥గ॥ల అవిభాజ్యపు స్థలం అన్ని యాజిమెంటరీ హక్కులతో కలదు.
బి-షెడ్యూల్: పై ఎ-షెడ్యూల్‌లోని మొత్తం స్థలంలో నిర్మితమైన "ఏఎంజి లుంబిని హోమ్స్" రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్, మూడవ అంతస్థు, ఫ్లాట్ నెం.302 విస్తీర్ణం 1110 చ॥అ॥ (కామన్ ఏరియా) ఆర్‌సిసి స్లాబ్ ఫ్లాట్
హద్దులు: తూర్పు: లిఫ్ట్ కొంతమేర మరియు ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: కామన్ కారిడార్
ఈ హద్దుల మధ్య విస్తీర్ణం 1110 చ॥అ॥ (కామన్ ఏరియాతో కలిపి) ఆర్‌సిసి స్లాబ్ ఫ్లాట్ మరియు స్టిల్ట్ ఫ్లోర్ నెం.302 కి చెంది 98 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో అపార్ట్‌మెంట్‌నకు సంబంధించిన అన్ని సౌకర్యాలు మరియు సదుపాయాలు, అన్ని యాజిమెంటరీ హక్కులతో సహా కలదు.
నెల్లూరు యస్‌ఆర్‌ఓ సందలి రిజిష్టర్డు అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.5297/2018, తేది.17/5/2018 ప్రకారం గల ఐటమ్ కలదు.

రిజర్వు ధర : రూ.27,90,000/- ధరావతు : రూ.2,79,000/- బిడ్ పెంపుదల మొత్తం రూ.50,000/-ఆస్తి ఐడి నెం.: IDIB6631704406

ఆస్థి పై ఏమైనా ఋణభారములు : లేవు

ఇ-వేలం తేది & సమయం : 19-11-2025, ఉదయం గం.11.00 నుండి సాయంత్రం గం.04.00 ల వరకు

బిడ్డర్లు ఆన్ లైన్ బిడ్ లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance Pvt. Ltd వారి వెబ్ సైట్ https://baanknet.com ను సందర్శించగలరు. సాంకేతిక సహాయం కోసం ఫోన్ నెంబర్ : 82912 20220 కు కాల్ చెయ్యగలరు. రిజిస్ట్రేషన్ స్టేటస్ కొరకు మరియు EMD స్టేటస్ కొరకు support.BAANKNET@psballiance.com కు E-Mail చెయ్యగలరు.
ఆస్తి వివరాలు మరియు ప్రాపర్టీ ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.com ను సందర్శించండి మరియు ఈ పోర్టల్ కు సంబంధించిన వివరణల కోసం దయచేసి హెల్ప్ డెస్క్ నెంబరు-82912 20220 ను సంప్రదించండి.
https://baanknet.com వెబ్ సైట్ లో ఆస్తి కోసం వెతుకుతున్నప్పుడు పైన పేర్కొన్న ప్రాపర్టీ ID నెంబర్ ఉపయోగించాలని బిడ్డర్లకు సూచించబడింది.

సంప్రదించవలసిన వ్యక్తి : సంజీవ్ మరియు మొబైల్ నెం. : 96420 56499, అధీకృత అధికారి & బ్రాంచ్ మేనేజర్

తేది : 01.11.2025, ప్రదేశం: నెల్లూరు — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, నెల్లూరు

(c) eenadu